
# మానవత మరిచిన క్షణం



బస్‌స్టాండులో నిలబడి ఉన్న తిలక్ వాచీ చూసుకున్నాడు. తొమ్మిది పది. తొమ్మిదింటికి రావలసి ఉన్న లిమిటెడ్ స్టాప్స్ బస్సు ఇంకా రాలేదు.

ఆకాశం మబ్బు పట్టి సన్నగా తుంపర పడుతూంది. బస్‌స్టాండ్ బస్సులతోను, మనుషులతోను కిటకిటలాడుతూంది. 'ఎంక్వైరీ' అని బోర్డు ఉన్న కిటికీ దగ్గర నిలబడిన జనం లోపల ఉన్న అతన్ని గోలగా ఏవేవో అడుగుతున్నారు.

విజయవాడకి ఇరవై మైళ్ళదూరంలో ఉన్న ఉయ్యూరులో పి. డబ్ల్యు. డి. డిపార్ట్‌మెంట్‌లో ఓవర్సీరుగా పనిచేస్తున్న తిలక్‌ని సరిగ్గా ఆఫీసు టైముకి చేరుస్తుంది విజయవాడ నుంచి వచ్చే లిమిటెడ్ స్టాప్స్ బస్సు. అందుకే ఉయ్యూరు మీదుగా పోయే బస్సులు చాలా ఉన్నా, లిమిటెడ్ స్టాప్స్‌లోనే వెడతాడు.

''ఏం భాయ్, మన వాడింకా వచ్చినట్టు లేదే?'' అప్పుడే వచ్చి తిలక్ పక్కన నిలబడిన శ్రీకాంత్ బస్‌ని ఉద్దేశించి అన్నాడు. శ్రీకాంత్ కూడా డెయిలీ ప్యాసింజరే. కాని, ఉయ్యూరు కాదు. ఆ రూట్‌లోనే పన్నెండు మైళ్ళ దూరంలో ఉన్న కంకిపాడులో అగ్రికల్చర్ ఆఫీసులో పనిచేస్తున్నాడు. దాదాపు రెండు సంవత్సరాల నుంచి కలిసి బస్సులో ప్రయాణం చేస్తుండటం చేత ఇద్దరికీ మంచి స్నేహం ఉంది.



వంశీ ఆర్ట్ (వ్రశ్రి)  చిత్రం—ఎస్. సంతోష్‌కుమార్ (వ్ర| రూ—33)

"ఇంకా రాలేదు. బహుశా మంగళగిరి రైల్వే క్రాసింగ్ దగ్గర దిగబడి ఉంటుంది" అన్నాడు తిలక్.

శ్రీకాంత్ మాట్లాడలేదు. కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ బస్‌స్టాండ్ ఔట్‌గేటులోంచి లోపలి కొస్తున్న వలుగు రమ్మాయిల కేసి ముఖం పొద్దు తిరుగుడు పువ్వులా తిప్పుతున్నాడు.

తిలక్ తిరిగి ఏదో అనబోయేంతలో అతని చెయ్యి దొరక పుచ్చుకుని, "పద, ఓ రౌండ్ కొట్టొద్దాం" అని లాగాడు. తిలక్ అయిష్టంగా నిలుచున్న చోటి నుంచి కదలలేదు.

శ్రీకాంత్ నవ్వి, "ఓ! నువ్వు మంచి బాలుడివి కదూ? మరిచిపోయాను. ఇప్పుడే వస్తా నుండు" అని వెళ్ళిపోయాడు.

తిలక్ ఉద్దేశంలో శ్రీకాంత్‌కి అమ్మాయిల పిచ్చి ఉంది. ఆ మాటే అన్నా డొకసారి— "నాలుగేళ్ళు కో-ఎడ్యుకేషన్ కాలేజీలో చదివినా నీకు పరదా తీరలేదా?" అని.

శ్రీకాంత్ తిలక్ ఏమన్నా పట్టించుకోడు. పైగా— "నీలాంటి ఫస్టు బెంచీ కుర్రాళ్ళు కాలేజీలోనే కాదు, జీవితంలో కూడా సుఖపడలేరు" అంటాడు. బస్సు రావటానికి పది నిమిషాలు పైముంటే చాలు, బస్‌స్టాండ్ అంతా కలయ తిరుగుతాడు— షెల్టర్లు, వెయిటింగ్ రూమ్స్, ఫ్రూట్‌స్టాలు, బుక్‌స్టాలు దగ్గర నిలబడి ఉన్న అమ్మాయిల ముఖాల్లోకి చూస్తూ.

అయిదు నిమిషాలు తిరిగి తిలక్ నిలుచున్న చోటికే వచ్చాడు. "ప్చ్. లాభం లేదు, గురూ! ఈ రోజు మన ప్యూరు డల్." నిరుత్సాహంగా అన్నాడు.

'వర్షం వస్తుందని జడిసి ప్రయాణాలు మాని ఇళ్ళలో కూర్చుని ఉంటారు."

"గుడ్మ, సార్" అన్న గొంతు విని వెనక్కి తిరిగి చూశా రిద్దరూ. పుల్లల్లాగా వేళ్ళాడుతున్న చేతులతో, తెగమాసి గుండీలు లేక మొలతాడుతో నిలిపి ఉన్న చిరుగుల నిక్కరు తప్ప ఒంటిమీద మరే ఆచ్ఛాదన లేని పది పన్నెండేళ్ళ పిల్లవాడొకడు నిలబడి ఉన్నాడు. తిలక్‌ని చూసి మెలి తిరిగి ఉన్న వాడి అవిటి చేతుల్ని నమస్కారం పెట్టినట్టు దగ్గరికి చేర్చాడు. వాడి పేరు మునేసు. బస్—స్టాండ్‌లో అడుక్కునే వాళ్ళలో ఒకడు.

వాడికి అతి ప్రయాసపడి, "గుడ్ మార్నింగ్, సర్!" అనటం నేర్పాడు శ్రీకాంత్. కాని, వాడు ఏ రోజు కా రోజు నోరు తిరక్క 'గుడ్మ, సార్' అంటూ ఉంటాడు.

శ్రీకాంత్ మునేసుని చూసి నవ్వుతూ, "ఒరే మునేసూ, ఓ విషయంలో నీకూ, నాకూ పోలికుందిరా! రోజూ నువ్వు స్టాండింగు కొస్తావు. నేనూ వస్తాను. ఇద్దరం వచ్చేది పొట్టకూటికోసమే కాని, తేడా ఎక్కడొచ్చిందంటే నేను పోను, రాను రెండు బస్సులు ఎక్కి దిగితే, నువ్వు రోజుకి ఓ డెబ్బై బస్సులు ఎక్కి, దిగుతావు. అదీ నీ గొప్పదనం" అన్నాడు.

మునేసుకి అర్థం కాకపోయినా, అర్థమైనట్టు నవ్వాడు. శ్రీకాంత్ జేబులోంచి పది పైసలు తీసి మునేసు లాగు జేబులో వేశాడు.

రోజూ తిలక్, శ్రీకాంత్ చెరో పది పైసలు ఇస్తారు మునేసుకి.

తిలక్ జేబులు తడిమి చూసుకుని, "చిల్లర లేదురా. బస్ వచ్చాక కండక్టర్నడిగి ఇస్తాలే" అన్నాడు.

పరేవని తల ఊపి వెళ్ళిపోతున్న మునేసుని చూస్తూ అన్నాడు శ్రీకాంత్: "వాడి నవ్వు చూడు, బ్రదర్, బ్యూటిఫుల్! అవిటివాడుగా పుట్టకుండా ఉంటే వీడి జాతకం మరోలా—బహుశా ప్రాస్పెక్టివ్‌గా ఉండేది."

"ఎలా ఉంటుంది?" నిర్వికారంగా అన్నాడు తిలక్. "అడుక్కు తినేవాడు ఎల్లా పుట్టినా ఒకటే. వీడు సరిగ్గా పుట్టి ఉంటే దున్నపోతులా ఉన్నావు పని చేసుకు బతకమని కసిరి కొడతా రందరూ. ఆఖరికి ముష్టి కూడా దొరక్క ఏ జేబులు కొట్టేవాడుగానో లేక మరో పిడపురుగుగానో తయారయ్యేవాడు."

ఉన్నట్టుండి శ్రీకాంత్ మోచేత్తో పొడిచేసరికి కళ్ళు ప్రైర్శ్న కమ్మాయి తిలక్‌కి. కోపంగా చూశాడు. శ్రీకాంత్ చూపులు ఇంకెక్కడో ఉన్నాయి. కళ్ళు ఆర్క్‌లైట్లలా వెలుగుతున్నాయి. నోరు కొద్దిగా తెరుచుకుని ఉంది.

ఆ చూపులకి సంబంధించిన ఆబ్జెక్ట్ ఏమిటో తిలక్‌కి తెలుసు. 'కొత్తేముంది—మామూలేగా?' అనుకుని బస్సు కోసం చూడబోయేంతలో అతని కళ్ళ చివర ఓ మెరుపు మెరిసింది. శ్రీకాంత్ బిగుసుకుపోవటానికి కారణమైన ఆ మెరుపు తీగ రిక్షావాడికి డబ్బు లిచ్చి చేతిలో ఉన్న మాగజైన్‌ని తలమీద వర్షపు చినుకులు పడకుండా అడ్డు పెట్టుకుని,

## దేవరకొండ మురళి

మరో చేత్తో చీర అంచుకి నేల తడి అంటకుండా జాగ్రత్త పడుతూ నెమ్మదిగా నడిచి వస్తోంది. ఆమె భుజానికి ఎయిర్‌బాగ్ వేళ్ళాడుతూంది.

ఆమె తాము నిలుచున్న వైపే రావటం చూసి శ్రీకాంత్ నోరు మరి కొంత తెరుచుకుంది. అది చూసి తిలక్ శ్రీకాంత్ డొక్కలో వెన్నుపూస లగిలేట్టు ఒక్క పోటు పొడిచాడు. బాధతో అరవబోయి తిలక్ కేసి గుడ్లురిమాడు శ్రీకాంత్.

"ఏం లేదు. నువ్వలా నోరెళ్ళబెడితే చూసేవాళ్ళకి హంస లేచిపోయిందా అన్న అనుమానం కలుగుతోంది" అన్నాడు తిలక్ నవ్వుతూ. "అయినా, నీ కిదేం జబ్బు? ఆడపిల్లల్ని చూసీ చూసీ నీ నోరు అలా కుక్కలా నాలిక వేళ్ళాడేసుకుని తెరుచుకుని ఉండిపోతుంది కొన్నాళ్ళకి."

ఈ మాట లెక్కడ విన్నదో నని ఆమె కేసి కంగారుగా చూశాడు శ్రీకాంత్. ఆమె ఇదేం గమనించకుండా కొద్ది దూరంలో బుక్‌స్టాలు దగ్గర నిలబడి పుస్తకాలు చూస్తోంది.

శ్రీకాంత్‌ని ఎంత గేలి చేస్తున్నా, ఆమె కేసి మరోసారి చూడకుండా ఉండలేకపోయాడు తిలక్. ఆమె కట్టుకున్న లేత పసుపు పచ్చరంగు చీరతో ఆమె శరీరపు పసిమి అందంగా కలిసిపోయింది. పొడుగాటి జడ. అనవసరమైన ఆడంబరాలేమీ లేకుండా సింపుల్‌గా ఉంది. సహజంగా సౌందర్యవంతురాలైన ఆమెకి నిరాడంబరత మరింత అందాన్నిచ్చింది.

"ఓ మార్వలెస్!" అన్నాడు శ్రీకాంత్ తిలక్ చెవిలో.

పేజీలో ఉంచి పుస్తకం మూసేసి, తిరిగి పేజీలు నెమ్మదిగా తిప్పసాగాడు. ఈ పని చేస్తున్నంతసేపు ఆమెని ఓ కంట గమనిస్తూనే ఉన్నాడు.

రోజా తనిచ్చే పది పైసల కోసం ఆశించి, ఆ రోజా భంగుడిన మునేసు ముఖం ఆ సమయంలో గుర్తుకి రాలేదు తిలక్‌కి.

ఉయ్యూరు వచ్చేసింది. బస్సులంకి ఓ పదిరు కాఫీ బ్రేక్. తిలక్ లేచి నిలబడ్డాడు 'ఫిలిప్స్ ఫేర్' ఆమె కిచ్చేసి థాంక్స్ చెప్పాడు

పెదిమలు కదలని చిరునవ్వు ఒలికి నో మెన్షన్ చెప్పింది.

బస్సు దిగి బస్సుకి అవతలి పైపు రోడ్డువారగా నిలబడ్డాడు. బస్సు కిటికీ లోంచి ఆమె ముఖం కనిపిస్తూంది.

పది నిమిషాలు గడిచాయి. ఆమె ముఖంలో ఆశించిన మార్పేమీ కనిపించలేదు తిలక్‌కి. తిరిగి బస్సు దగ్గర కొచ్చాడు. డ్రైవరు, కండక్టరు కాఫీకి వెళ్ళడం చేత బస్సు తలుపు తెరిచి ఉంది. లోపలికి దృష్టి సారించి ఆమెని చూసి హతాశుడయ్యాడు.

ఆమె చేతిలో 'ఫిలిప్స్ ఫేర్' లేదు. ఏదో పుస్తకం ఉంది. తీరిగ్గా చదువుకుంటూంది. ఆమె కళ్ళ దగ్గర ఉన్న ఎయిర్‌బాగ్ సైడ్ పాకెట్‌లోంచి పైకి కనిపిస్తున్న 'ఫిలిప్స్ ఫేర్' ఒక్కసారిగా వెక్కిరించింది.

ఏం చెయ్యాలో తోచక అలాగే నిలబడ్డాడు. ఇంతలో డ్రైవరు, కండక్టరు వచ్చి బస్సు ఎక్కారు. చూస్తుండగానే బస్సు కదిలి వెళ్ళిపోయింది.

నీరసంగా ఆఫీసు కేసి నడిచాడు

* * *

ఆ రాత్రి తిలక్‌కి ఎన్నో కలలు వచ్చాయి. ఒక కలలో ఏంజెలిక్ బ్యూటీ పది రూపాయల నోటు చేత్తో పట్టుకుని అతనిని వెతుక్కుంటూ వచ్చింది. మరో కలలో ఇద్దరూ కలిసి ఎంతలేసి మెట్లు ఎక్కుతున్నారు. ఆమెకి అలసటతో ఊపిరి ఎగదన్నింది. గుండెలు ఎగిరెగిరి పడుతుంటే చేతులు బలంగా ఊపుతూ 'నా పిల్ల వాడు' అని అంటూంది. [illegible] పక్కనే [illegible] సుఖంగా నిద్రపోతున్నాడు. ఆమె అలాగే కళ్ళు మూసుకుని అస్పష్టంగా ఏదో అంటూంది.

పాతే కొద్ది సేపటిలో తెల్లవారు తుందనగా వచ్చిన కల అర్థం కాలేదు తిలక్‌కి. తను, శ్రీకాంత్ ఆమెకి చెరో పక్క నడుస్తున్నారు. ఆమె ఒక వింత



ఉదయం      ఫొటో—సీతారాజారావు (విశాఖపట్నం—2)

పరిక రంగంలో. ఆమె వెళ్ళి దూరంగా నిలబడింది. తను, శ్రీకాంత్ పరుగెత్తుకుంటూ వచ్చి ఆమెని చేరుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఓ ఎత్తైన కొండ కేసి ఏదో ఏదో ఎరుపుగా కనిపించింది ఆ ఎరుపు క్షణక్షణానికీ ఎక్కువవుతూంది. ఆయాసంతో వగరుస్తూ పరుగెత్తుతున్నారు. శ్రీకాంత్ అప్పుడే ఆమె దాపుకి వెళ్ళిపోయాడు. తనకి నీరుపర్వతాన్ని మోస్తున్నంత బరువుగా ఉంది. శరీరంలో కండరాలన్నీ కిందకి గుంజేస్తున్నాయి. మరో నిమిషంలో ఆమెని చేరుకోబోతున్న శ్రీకాంత్‌ని చూసి చేతులు గాలిలో ఊపుతూ, "నో, నో" అని అరుస్తున్నాడు. దగ్గరికొచ్చిన శ్రీకాంత్‌ని చూసి ఆమె చేతులు చాపింది. తను కుప్పలా కూలిపోయాడు. వెల్లకిలా పడిన తన శరీరం మీద రోడ్డురోలర్ నడుస్తున్నంత బాధగా ఉంది. ఊపిరి అందటం లేదు. కళ్ళు తేలవేస్తున్నాడు.

ఇంతలో శ్రీకంత్, ఆమె చేతులు కలిపి నడుచుకుంటూ వచ్చారు. శ్రీకాంత్ మోకాళ్ళమీద నిలబడి వంగి తన జేబులో చెయ్యి పెట్టి, అంతవరకు తన గుండెలని పైశాచిక బలంతో అదిమేస్తున్న ఆ వస్తువుని పక్షి ఈకని తీసినంత తేలిగ్గా పైకి తీశాడు.

అది పది పైసల బిళ్ళ.

ఇంతలో నవ్వు వినిపించింది. మొదట్లో దగ్గరగా, ఆత్మీయంగా వినిపించిన ఆ నవ్వు, రానురాను కఠినంగా మారి దూరం అవుతూ కొద్దిసేపటికి ఆగిపోయింది.

వెంటనే మెలకువ వచ్చింది తిలక్‌కి. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. ఒళ్ళంతా చెమటలు పట్టి ఉంది. కల చివర్లో వినిపించిన ఆ నవ్వే చెవుల్లో గింగురుమని మోగింది.

అది . . . మునేసు నవ్వు.

మూడు రోజుల తరవాత తిలక్ ఆ ఉదయం మామూలుగా బస్‌స్టాండ్‌లో నిలబడి ఉన్నాడు. రెండవ శనివారం కద సోమవారం నాడు పబ్లిక్ హాలిడే కావటంగా వచ్చిన మూడు రోజుల సెలవులో అతను స్వగ్రామం వెళ్ళాడు. అక్కడ చిన్ననాటి స్నేహితులతోను, ఇంట్లో చిన్న తమ్ముళ్ళు, చెల్లెళ్ళ కేరింతలతోను రోజులు సరదాగా గడిచి పోయాయి.

'ఆమె'ను గురించిన జ్ఞాపకం మరుగున పడింది.

ఆ నాడు మునేసు పట్ల తన ప్రవర్తన గుర్తుకు వచ్చింది. తన అవివేకానికి బాధ పడ్డాడు. ఆ రోజు తన వేదో ఊహించినట్టు ప్రవర్తించాడు.

బస్‌స్టాండ్ అంతా కలయచూశాడు. శ్రీకాంత్ ఎందుచేతనో రాలేదు. ఈ సారి బెరుకు బెరుకుగా షెల్టర్సు కింద చూశాడు.

మునేసు జాడ లేదు.

ఇంతలో తన కెదురుగా కొంచెం దూరంలో ఆగి ఉన్న బస్సు టాప్ మీదికి సామాన్లు ఎక్కించి దిగుతున్న కూలీ కనిపించాడు. వాడి పేరు సైదులు. మునేసుకీ, వాడికీ స్నేహం ఉంది.

చప్పట్లు కొట్టి సైదులుని పిలిచాడు తిలక్.

"ఏం బాబూ, సామా నెక్కించాలా?" అంటూ వచ్చాడు సైదులు.

"అక్కర్లేదోయ్. ఈ వేళ మునేసు రాలేదా?"

సైదులు మాట్లాడలేదు. తలకి పాగాలా చుట్టిన తుండుగుడ్డని తీసి భుజాన వేసుకుని అన్నాడు: "మునేసు లేడు" అతని కంఠంలో మార్పు వచ్చింది.

తిలక్‌కి అర్థం కాలేదు. "ఏమయ్యాడు? అడుక్కోవటానికి మరో చోటికి వెళ్ళాడా?"

"చచ్చిపోయాడు.'

తిలక్ చేతిలోంచి డైరీ కింద పడింది. నెమ్మదిగా వంగి తీసుకున్నాడు. చేతులు వణుకుతున్నాయి.

మామూలుగా ఉందామని విశ్వ ప్రయత్నం చేస్తూ అన్నాడు: "ఎందుకు పోయాడు? అన లేమైంది?"

సైదులు చెపుతుంటే చేష్టలుడిగి వింటూ నిలబడిపోయాడు.

"ఆ రోజు శుక్రవారం అనుకుంటా. పొద్దున్న తొమ్మిదిన్నరదాకా స్టాండింగులో అడుక్కుంటూనే ఉన్నాడు. తరవాత వర్షం జోరుగా కురుస్తున్నా, బయటికి వెళ్ళి పోయాడు. అడుక్కోవటానికి ఇంకెక్కడి కైనా వెళ్ళాడేమో అనుకున్నాను. ఆ రోజంతా కనిపించనే లేదు. కాని, రాత్రి మూడు జాముల తరవాత, హైదరాబాదు బండ్లు వచ్చేవేళ, ఎప్పుడు చేరాడో ఏమో, ఇక్కడే ఒక సిమెంటు బెంచీకింద ముడుచుకుపోయి పడుకుని కనిపించాడు పళ్ళు గిట్ట కరుచుకు పోయి ఉన్నాయి. బాగా వణుకుతున్నాడు. లేవుదామని చూశాను. ఈ లోకంలో లేడు. నేనూ, మరో కూలీ కలిసి రిక్షామీద గవర్న మెంటు ఆసుపత్రికి తీసుకెళ్ళాం. డాక్టరు బాబు వచ్చి చూశాడు. ఇంతదాకా ఏం చేస్తున్నారని తిట్టాడు. మూదిమందు రాసిచ్చి అరగంటలో తెమ్మన్నాడు. ఆసుపత్రిలో మందులు లేవుట. ఇంత రాత్రివేళ కొట్లెక్కడ ఉంటాయని అడిగాను. ఒక మందు కొట్టు పేరు చెప్పి ఆ కొట్టు వెనకాల ఇంట్లో పడుకున్నతన్ని లేపి, అవసరం అయితే తన పేరు చెప్పి తీసుకురమ్మని చెప్పాడు. నా దగ్గిర రెండు రూపాయల చిల్లర తప్ప వేరే డబ్బులు లేవు. నా వెంట వచ్చిన కూలీ దగ్గిరకూడా లేవు. బల్లమీద కళ్ళు మూసుకుని పడి ఉన్న మునేసు లాగూ జేబులు తడిమి చూశాను. కొంత చిల్లర దొరికింది. తీసుకుని పరుగెట్టాను. కొట్టు వెనకాల పడుకుని ఉన్న ఆసామిని లేపేసరికి



క్రీస్తు జననం. చిత్రం—లావణ్య (శ్రీశైలం)

గియ్యమంటూ లేపాడు. మందూ లేదు, ఏకానం లేదు పొమ్మని కసిరి ఎళ్ళి దుప్పటి ముసుగెట్టాడు. డాక్టరుబాబు పేరు చెప్పి, ఆయన తీసుకురమ్మన్నారని చెప్పేను. బాబ్బాబు అని బతిమాలాను. కాసేపటికి విసుక్కుంటూ లేచాడు. తూలుకుంటూ ఎళ్ళి కొట్టు తలుపు తీశాడు. అయ్య చచ్చేనకున్నాడని అప్పట కర్థమైంది నాకు. చీటీ చూసి మందు సీసా బయటికి తీసి చేతట్టి పెట్టుకుని, డబ్బుల కోసం రెండో చెయ్యి చాపాడు. నా దగ్గిర ఉన్నదంతా చేతిలో కుమ్మరించాను. అంతా చిల్లరిచ్చినందుకు సణుక్కుంటూ లెక్కెట్టుకున్నాడు. అంతే. కోపంతో మండిపడ్డాడు. డబ్బులు చాల్లేదంట. డబ్బులు లేకుండా వచ్చినందుకు నన్నూ, పంపించినందుకు డాక్టర్బాబునీ కలిపి తిట్టాడు. మందుసీసా లాక్కుని నన్ను బయటికి తోసి తలుపేశాడు దయ ఉంచమనీ, ప్రాణం మీదికొచ్చిందనీ బతిమాలాను. కాళ్ళమీద పడ్డాను. వినలేదు. కూలివాణ్ణి. నే నేం చెయ్యగలను? చేసేది లేక వెనక్కి తిరిగాను. నేను ఆసుపత్రికి వచ్చిన కొద్దిసేపటికి మునేను చచ్చిపోయాడు." తిలక్ ముఖాన కత్తివాటుకి నెత్తురుచుక్క లేదు. నాలుకతో ఎండిపోతున్న పెదాలు తడుపుకుని బలవంతాన గుటక మింగాడు. మునేను చావుకి తను కారణం కాకుండా అరుస్తున్న అంతరాత్మ నోరు నొక్కి, అతి కష్టంమీద గొంతు పెగుల్చుకుని అడిగాడు మైదులుని: "మాదిమందుకి ఎంత తక్కువైంది ఆ రోజున?"

"పది పైసలు."

కెవ్వుమని అరిచింది తిలక్ అంతరాత్మ.

★